# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 14-04-2016**

మలేషియా రాజధాని కౌలాలంపూర్ లో 2015 డిసెంబర్ నెలలో జరిగిన 24వ ప్రపంచ యోగా ఛాంపియన్ షిప్ లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి మాస్టర్ పి. సుందర్ రాజు రెండు పోటీలలో రజత మరియు కాంస్య పతకాలను సాధించారు. అంతకు ముందు థాయ్ లాండ్ రాజధాని బ్యాంకాక్ నగరంలో 2015 జూన్ నెలలో జరిగిన 5వ ఏషియన్ యోగా ఛాంపియన్ షిప్ లో 3వ స్థానాన్ని కైవసం చేసుకొని కాంస్య పతాకాన్ని సాధించి ప్రపంచ యోగా ఛాంపియన్ షిప్ లో పాల్గొనడానకి శ్రీ సుందర్ రాజ్ అర్హత సాధించారు. అద్భుత ప్రతిభ కనబరచిన తెలంగాణ ముద్దుబిడ్డ సుందర్ రాజ్ ని ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు రూ. 5,00,000 నగదు బహుమతితో సత్కరించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**